సంపుటి :02 సంచిక :70 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

ఉష్ణోగ్రతలు
కనిష్ఠం : 26
గరిష్ఠం : 39

సోమవారం 28, ఏప్రిల్ 2025

## విద్యుత్తు కోతలు లేవ్..

- రాష్ట్రంలో నిరంతర సరఫరాకు చర్యలు
- బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో..

## కేసీఆర్ స్పీచ్‌లో పసలేదు

- అక్కసు వెళ్లబోసుకున్నారు అంతే..
- బీఆర్ఎస్ అధినేతపై సీఎం రేవంత్‌రెడ్డి



2లో..



## భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్

మంత్రి కొండా సురేఖ

2లో..



## విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు..

- భూమి హక్కుల కోసం పటిష్టమైన చట్టం..
- భూభారతిని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదే..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎల్కతుర్తిలో అవగాహన సదస్సు

4లో..

# తుస్సుమన్న కేసీఆర్ స్పీచ్!



పంచ్‌లు లేవు. పవర్‌ఫుల్ డైలాగులూ లేవు. సామెతలు, సెటైర్ల ఊసేలేదు. గతంలోలాగా ఉర్రూతలూగించే ప్రసంగమూ కాదు. నిన్న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ స్పీచ్‌పై గులాబీ శ్రేణులతోపాటు సాధారణ ప్రజల్లోనూ కలిగిన అభిప్రాయం ఇది. సభ ఏర్పాట్లు, భారీగా జన సమీకరణలో సక్సెసైనా.. ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన అధినేత ప్రసంగం మాత్రం తీవ్ర నిరాశపరిచిందనే టాక్ వినిపిస్తోంది. ఆధ్యంతం అత్యంత పేలవంగా స్పీచ్ సాగిందని సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. అంతేగాక .. గతానికి పూర్తి భిన్నంగా కేసీఆర్ బహిరంగ సభలో మొదటిసారి కాగితం చూస్తూ ప్రసంగించడమూ అందరినీ ఆశ్చర్యపర్చింది. పేపర్ చూడకుండా అనర్గళంగా గంటల కొద్దీ ధాటిగా మాటల తూటాలు పేల్చే కేసీఆర్.. తాజాగా ఎల్కతుర్తి సభలో తుస్సుమనిపించారంటూ ప్రచారం జరుగుతోంది. సుమారు 16 మాసాలుగా ఫాంహౌస్ గడప దాటని కేసీఆర్.. రెండుసార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. ఈనేపథ్యంలోనే రజతోత్సవ సభపై పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. అయితే.. ఈ సభతో అనుకున్న ఫలితం వచ్చిందా ? కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత కల్పించేలా చేసిన ప్రసంగం ఏ మేరకు ఫలించిందన్న చర్చ జరుగుతోంది. —అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

2లో..

- రజతోత్సవ సభలో పేలవంగా అధినేత ప్రసంగం
- తొలిసారిగా కాగితం చూస్తూ వేదికపై మాటలు
- గతానికి పూర్తి భిన్నంగా గులాబీ బాస్ తీరు
- సభికుల నుంచి రియాక్షన్ రాలేదని అభిప్రాయాలు
- కొత్తగా చెప్పిందేంలేదని శ్రేణులు, అభిమానుల నిరాశ
- భారీ అంచనాల్లో నేతలు, కార్యకర్తలు

# చర్చలు ఫలించేనా?

## ఆపరేషన్ కగార్ ఆగేనా ?



4లో..

- దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ
- కేంద్రం వైఖరిపై మండిపడుతున్న పౌరహక్కుల సంఘాలు, మేధావులు
- తెలంగాణ ప్రభుత్వంపైనా తీవ్ర ఒత్తిడి
- ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలని కేసీఆర్ డిమాండ్
- నిన్న సీఎంను కలిసిన పౌర హక్కుల నేతలు
- ఇవాళ జానారెడ్డితో సీఎం కీలక భేటీ
- మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ ఏర్పాటు..
- ఈసారి చర్చలైనా కొలిక్కి వచ్చేనా ?

ప్రస్తుతం ఆపరేషన్ కగార్‌పై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. పౌరహక్కుల సంఘాలు, మేధావులు, పలు పార్టీలు కేంద్రం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలో శాంతి చర్చల కమిటీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపైనా ఒత్తిడి పెంచుతున్నారు. మరోపక్క చర్చలకు తాము సిద్ధం అంటూ ఇప్పటికే పలుమార్లు మావోయిస్టు ముఖ్య నేతలు ప్రకటనలు విడుదల చేశారు. ఈక్రమంలోనే మావోయిస్టులపై కాల్పులు వెంటనే ఆపాలని కోరుతూ నిన్న శాంతి చర్చల కమిటీ నేతలు సీఎంను కలిసి కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ అంశంపై ఇవాళ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. నిన్న ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభలోనూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా... 2004లోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మావోయిస్టులతో చర్చలు జరిపిన విషయం విధితమే.

— అక్షరదర్బార్, హైదరాబాద్



# విద్యుత్తు కోతలు లేవ్..

- రాష్ట్రంలో నిరంతర సరఫరాకు చర్యలు
- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

అక్షరదర్బార్, హనుమకొండ : రాష్ట్రంలో రైతులు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగ పూర్ శివారులో 33/11 కెవి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కలెక్టర్ ప్రావీణ్య, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మెరుగైన విద్యుత్ సేవలను అందించాలనే ఉద్దేశంతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రూ. 2.14 కోట్ల వ్యయంతో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అధికా రులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నివా సాలకు, వ్యవసాయానికి అందించే విద్యుత్ సర ఫరాలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేవన్నారు. అప్రకటిత విద్యుత్తు కోతలు లేకుండా ఎప్పటిక ప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు.





## కేసీఆర్ స్పీచ్‌లో పసలేదు

- అక్కసు వెళ్లబోసుకున్నారు అంతే..
- బీఆర్ఎస్ అధినేతపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

అక్షరదర్బార్, హైదరాబాద్: కేసీఆర్ స్పీచ్‌లో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన తన అక్కసు వెల్లబోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్, మోడీ వాళ్ల అవసరా లకు అనుగుణంగా మాట్లాడుతారని మండిపడ్డారు. నాకు, రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందన్నారు. నేను ఎవర్ని నమ్మించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీమ్‌లు ఏ రాష్ట్రంలో అమలులో లేవన్నారు. ఎన్నికలకు చివరి 6 నెలలు తన పాలనపై చర్చ జరుగుతోందని రేవంత్ రెడ్డి మీడి యా చిట్ చాట్‌లో అన్నారు. కగార్ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని, కగార్‌పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభు త్వం విధానం ప్రకటిస్తామన్నారు. కేసీఆర్ తన అక్కసు మొత్తం క క్కారు. పిల్లగాళ్లు అని కేటీఆర్, హరీష్ రావులను కేసీఆర్ అన్నా డు. మరి వారిని ఎందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారు? అని ప్రశ్నిం చారు. నేను ఇంకా ఇరవై సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటా. నేను చట్టప్రకారమే నడుచుకుంటానని రేవంత్ స్పష్టంచేశారు.

## భూభారతి దేశానికే రోల్ మోడల్

మంత్రి కొండా సురేఖ



అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి దేశానికే రోల్ మోడల్ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూర మండలంలోని మంగపూర్ గ్రామంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై మంత్రి సురేఖ మాట్లాడుతూ... త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. దేశంలో తీవ్రవాదాన్ని కూకటి వేళ్ళ తో పెకిలించాల న్నారు. తీవ్రవాదుల దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు.

# తుస్సుమన్న కేసీఆర్ స్పీచ్ !



- రజతోత్సవ సభలో పేలవంగా అధినేత ప్రసంగం
- తొలిసారిగా కాగితం చూస్తూ వేదికపై మాటలు
- గతానికి పూర్తి భిన్నంగా గులాబీ బాస్ తీరు
- సభికుల నుంచి రియాక్షన్ రాలేదని అభిప్రాయాలు
- కొత్తగా చెప్పిందేంలేదని శ్రేణులు, అభిమానుల నిరాశ
- కొద్ది రోజులుగా భారీ అంచనాల్లో నేతలు, కార్యకర్తలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : పంచ్‌లు లేవు. పవర్‌ఫుల్ డైలాగులూ లేవు. సామెతలు, సెటైర్ల ఊసేలేదు. గతంలోలాగా ఉర్రూతలూగించే ప్రసంగమూ కాదు. నిన్న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ స్పీచ్‌పై గులాబీ శ్రేణులతోపాటు సాధారణ ప్రజల్లోనూ కలిగిన అభిప్రాయం ఇది. సభ ఏర్పాట్లు, భారీగా జన సమీకరణలో సక్సెసైనా.. ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన అధినేత ప్రసంగం మాత్రం తీవ్ర నిరాశపరిచిందనే టాక్ వినిపిస్తోంది. ఆద్యంతం అత్యంత పేలవంగా స్పీచ్ సాగిందని సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. అంతేగాక .. గతానికి పూర్తి భిన్నంగా కేసీఆర్ బహి రంగ సభలో మొదటిసారి కాగితం చూస్తూ ప్రసంగి ంచడమూ అందరినీ ఆశ్చర్యపర్చింది. పేపర్ చూడకుండా అనర్గళంగా గంటల కొద్దీ ధాటిగా మాటల తూటాలు పేల్చే కేసీఆర్.. తాజాగా ఎల్కతుర్తి సభలో తుస్సుమనిపించారంటూ ప్రచారం జరుగుతోంది. సుమారు 16 మాసాలుగా ఫాంహౌస్ గడప దాటని కేసీఆర్.. రెండుసార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. ఈనేపథ్యంలోనే రజతోత్సవ సభపై పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. అయితే.. ఈ సభతో అనుకున్న ఫలితం వచ్చిందా ? కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత కల్పించేలా చేసిన ప్రసంగం ఏ మేరకు ఫలించిందన్న చర్చ జరుగుతోంది.

### ఆ నలుగురికి అభినందన

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంలో ఆ నలు గురు కీలకపాత్ర పోషించారు. ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సభ నిర్వహణలో అన్నీతామై వ్యవహరించారు. ఎల్కతు ర్తిలో సభ నిర్ణయించినప్పటి నుంచి ఏర్పాట్లను దగ్గు రుండి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆ నలుగురు నేతలను సభా ముఖంగా కేసీఆర్ అభినందించారు. సభ విజయవంతంలో శక్తిమేరకు పనిచేశారంటూ కితాబిచ్చారు.

### కొత్తగా చెప్పిందేంలేదు

వాస్తవానికి కేసీఆర్ ప్రసంగంలో కొత్తగా చెప్పింది ఏమీలేదన్న వాదన మేధావుల నుంచి వినిపిస్తోంది. విపక్ష పార్టీగా అధికారపక్షంపై ఆయన దూకుడు చూపించి విమర్శలు గుప్పించారు. పథకాలు తాము ఉన్నప్పుడు వచ్చేవని.. ఇప్పుడు రావడంలేదని అన్నారు. కానీ.. ఈ తరహా ప్రయత్నాలతో పార్టీని పుంజుకునే ప్రయత్నం చేయడం కేసీఆర్ స్థాయికి సరికాదన్న వాదన వినిపిస్తోంది. మేధావులు సైతం బీఆర్ఎస్ అధినేత ప్రసంగంపై పెదవి విరుస్తున్నారు. అనుకున్న స్థాయిలో.. కేసీఆర్ ప్రసంగంపై సభికుల నుంచి రియాక్షన్ రాలేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దశ-దిశ చూపించాల్సిన ఈ సమయంలో ప్రభుత్వంపై నిప్పులు చెరగడమే ధ్యేయంగా సాగిన ప్రసంగంపై ప్రజల నుంచి కూడా.. పెద్దగా స్పందన రాలేదని చర్చ జరుగుతోంది. వాస్తవానికి కేసీఆర్ ప్రసంగంపై చాలానే అంచనాలు ఉన్నాయి. కానీ.. వాటిని చేరుకునే క్రమంలో ప్రభుత్వంపై ఏకపక్షంగా విమర్శలు చేయడం.. కాకుండా.. ప్రజల కోణం నుంచి ఆయన ఆలోచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# సంస్థాగత నిర్మాణంతోనే పార్టీ పటిష్ఠం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హనుమకొండ : సంస్థాగత నిర్మాణంతోనే కాంగ్రెస్ పార్టీ పటిష్ఠం అవుతుందని, నాయకులు, పార్టీ శ్రేణులు సంస్థాగత నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం పై సోమవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా, వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించే టీపీసీసీ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షు లతో నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా అబ్జర్వర్లుగా కే. వినయ్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ... గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

# ‘మాకుల’ వేంకటేశ్వరస్వామి ఆలయమే

అక్షర దర్బార్,మరిపెడ : దశాబ్దాల చరిత్ర కలిగిన మాకుల ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామికి చెందిన ఆలయమేనని మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి, బోడ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ఆలయ సమీపంలో వారు మాట్లాడుతూ.. మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి నేతృత్వంలో ఆలయం దశల వారీగా అభివృద్ధి చెందిందన్నారు. వేంకటేశ్వర స్వామి పేర దేవాలయానికి ఆలయ భూములు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. స్థానికేతరులు ఆలయ చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని హితవుపలికారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ నాల్లన్ చక్ర వర్తుల జగన్నాథ చార్యులు పాల్గొన్నారు.



## అమ్మాపురంలో పట్టపగలే
# దొంగల బీభత్సం..

- తాళం వేసి ఉన్న ఇంట్లో రూ.60వేల నగదు చోరీ..
- కేసు నమోదు చేసిన పోలీసులు

అక్షర దర్బార్,తొర్రూరు : పట్టపగలే తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నగదు అపహరించిన ఘటన సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం... అమ్మాపురం గ్రామానికి చెందిన మార్క పెద్ద లక్ష్మయ్య గౌడ్ దంపతులు సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి పనులకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగులు తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో దాచిన రూ.60వేల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# యువత సన్మార్గంలో నడవాలి

**భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం : యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్, ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమెల మండల కేంద్రంలో సోమవారం ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమెల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. చెడు వ్యసనాలకు, బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. కాగా, టోర్నీలో మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవ్పూర్, కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమెల ఎస్సై రమేష్, ఎస్సైలు పవన్, తమాషా రెడ్డి, మహేందర్ నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు
# కేటాయించాలి

**బీఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్**

**ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**



అక్షర దర్బార్, శాయంపేట : నిరుపేదలకు, ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని బహుజన సంక్షేమ సంఘం (బీఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం శాయంపేట ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. శాయంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అర్హులకు అన్యాయం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి గ్రామాన్ని సందర్శించి నిరుపేదలను గుర్తించి ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని అన్నారు.

## ఆపరేషన్ కగార్
# నిలిపివేయాలి

అక్షరదర్బార్, వరంగల్ : కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి 2026 మార్చిలోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ప్రకటించి మారణ హోమానికి తలపడడం అత్యంత దుర్మార్గమన్నారు. తెలంగాణ, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర సరిహద్దులోని కర్రెగుట్టల ప్రాంతంలో కేంద్ర పారా మిలిటరీ దళాలు వేలాదిగా మోహరించి నక్సలైట్లను పిట్టల్లాగా కాల్చిచంపడం అమానుషమన్నారు. చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నా.. కేంద్రం స్పందించకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా కగార్ ఆపరేషన్ నిలిపివేసి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.



## నిరుపేద కుటుంబానికి
# ఆర్థిక సాయం అందజేత

- వాట్సాప్ ద్వారా సేకరించిన నగదును అందజేసిన పులి రాజశేఖర్
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



అక్షర దర్బార్, సంగెం : సంగెం గ్రామానికి చెందిన వల్లాల లింగమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉందని తెలుసుకుని వాట్సాప్ గ్రూప్ ద్వారా పులి రాజశేఖర్, వివిధ వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం చేయాలని కోరగా.. రూ.31,828 సేకరించి మృతుడు భార్య సుజాత, కూతురు అక్షయకు అందజేశారు. కార్యక్రమంలో దాతలు మాజీ సర్పంచులు, కందకట్ల నరహరి, గుండేటి కుమారస్వామి,గుండేటి బాబు, మాజీ ఎంపిటిసి, పులి వీరస్వామి,మాజీ ఉప సర్పంచ్ కక్కర్ల శరత్ బాబు, మరియు గౌడ సంఘం అధ్యక్షులు ఆగపాటి రాజు, పులి రాజు, ఇప్పకాయలవిజయ ప్రకాష్ మెట్టిపెల్లి చిన్నస్వామి, జూలూరి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి
# చేయూత



అక్షర దర్బార్, తొర్రూరు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక చేయూతనందించారు. ఇటీవల కారు ప్రమాదంలో గద్దం రవీందర్ మృతిచెందగా, అతడితో పాటు విప్రో కంపెనీలో పనిచేసే స్నేహితులు మృతుని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. రూ.58 వేలు సేకరించి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కుటుంబానికి పెద్ద మనసుతో సాయం చేసిన రవీందర్ స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# లింగ సమానత్వంతోనే బాలల పరిరక్షణ

**ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి**

అక్షర దర్బార్, ఆత్మకూర్ : లింగ సమానత్వం ద్వారానే బాలల పరిరక్షణ సాధ్యమవుతుందని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎఫ్ఎంఎం, సాంఘిక సేవా సంస్థ వరంగల్, మా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో గ్రామైక్య సంఘ ప్రతినిధులకు, మండల సమాఖ్య ప్రతినిధులకు, స్వయం సహాయక బృందం మహిళలతో మహిళ సాధికారత, లింగ సమానత్వం, బాలలపై హింసను నిరోధించుట అనే అంశం పైన అవగాహన సదస్సును సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజంలో ఇంకా మహిళల పట్ల అనేక రకాలుగా హింస జరుగుతోందని, లింగ సమానత్వం సాధించడం ద్వారా మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, మహాయూత్ అంబాసిడర్ మధుమతి, మా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి. శ్వేత, మహిళలు పాల్గొన్నారు.



## ఆర్టీవోలు..పోలీసులు
# పని చేయలే..

- సభ ఫెయిల్ చేయడానికే చూసిండ్రు
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది ఫైర్



అక్షరదర్బార్, హన్మకొండ: బీఆర్ఎస్ రజతోత్సవ సభను ఫెయిల్ చేసేందుకు రేవంత్ సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేసిందని.. దీనికి ఆర్టీవోలు.., పోలీసుల పనితీరే నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్ అయ్యారు. సభకు వచ్చే వాహనాలను ఆర్టీవో అధికారులు అపారని.. కావాలని ట్రాఫిక్ జామ్ అయ్యేలా కుట్రలు చేశారని ఆరోపించారు. తాను ఆ సమయంలో అక్కడ ఉండి ఉంటే తన్నుడే అయి ఉండేదన్నారు. ఇక పోలీసులు కనీసం సహకరించలేదని.., ముందు నుంచి రూట్ మ్యాప్ వివరించినా పట్టించుకోలేదని ఆరోపించారు. 5 గంటలకే లారీలు వదిలేసారని.., తాము ట్రాఫిక్ క్లియర్ చేసుకున్నామని చెప్పారు.

# సెషన్ కోర్టు న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్ రమేష్ బాబు ను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయ, రక్షణ సంబంధిత విషయాలపై వారు చర్చించారు. జిల్లా కోర్టులో జరిగిన ఈ భేటీలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజు పాల్గొన్నారు.





# చర్చలు ఫలించేనా?
## ఆపరేషన్ కగార్ ఆగేనా ?

- దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ
- కేంద్రం వైఖరిపై మండిపడుతున్న పౌరహక్కుల సంఘాలు, మేధావులు
- తెలంగాణ ప్రభుత్వంపైనా తీవ్ర ఒత్తిడి
- ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలని కేసీఆర్ డిమాండ్
- నిన్న సీఎంను కలిసిన పౌర హక్కుల నేతలు
- ఇవాళ జానారెడ్డితో సీఎం కీలక భేటీ
- ఈక్రమంలోనే కాంగ్రెస్ సర్కార్ సంచలన నిర్ణయం
- మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ ఏర్పాటు..
- 2004లోనూ మావోయిస్టులతో వైఎస్ ప్రభుత్వం చర్చలు
- ఈసారి చర్చలైనా కొలిక్కి వచ్చేనా అంటూ అనుమానాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రస్తుతం ఆపరేషన్ కగార్‌పై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. పౌరహక్కుల సంఘాలు, మేధావులు, పలు పార్టీలు కేంద్రం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలో శాంతి చర్చల కమిటీ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపైనా ఒత్తిడి పెంచుతున్నారు. మరోపక్క చర్చలకు తాము సిద్ధం అంటూ ఇప్పటికే పలుమార్లు మావోయిస్టు ముఖ్య నేతలు ప్రకటనలు విడుదల చేశారు. ఈక్రమంలోనే మావోయిస్టులపై కాల్పులు వెంటనే ఆపాలని కోరుతూ నిన్న శాంతి చర్చల కమిటీ నేతలు సీఎంను కలిసి కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ అంశంపై ఇవాళ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. నిన్న ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభలోనూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా... 2004లోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మావోయిస్టులతో చర్చలు జరిపిన విషయం విధితమే.

### సామాజిక కోణంలోనే సమస్య..

మావోయిస్టులపై కాల్పులు వెంటనే ఆపాలంటూ శాంతి చర్చల కమిటీ నేతలు నిన్న సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో శాంతి చర్చల నేతలు సీఎంతో సమావేశమయ్యారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని కోరారు. శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, జంపన్న, రవి చందర్, దుర్గా ప్రసాద్ సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అయితే ఈ అశంపై చర్చించిన సీఎం.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుందని చెప్పారు. శాంతిభద్రతల అంశంగా పరిగణించదన్నారు. గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుని తమ నిర్ణయం వెల్లడిస్తామన్నారు.

## జానారెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ భేటీ..

ఆపరేషన్ కగార్, మావోయిస్టుల శాంతి చర్చలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి జానారెడ్డితో సీఎం రేవంత్ చర్చించారు. మావోయిస్టులతో జానారెడ్డి గతంలో చర్చలు జరిపిన అనుభవం ఉండటంతో ఇవాళ ఉదయం ఆయనతో భేటీ అయిన రేవంత్ విలువైన సలహాలు తీసుకున్నారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణ తదితర అంశాలపై చర్చించారు. ఆపరేషన్ కగార్‌పై ఎలా ముందుకు వెళ్లాలి, శాంతి చర్చలకు ఎలాంటి మార్గాలు అనుసరించాలి అనే అంశాలపై చర్చించారు. జానారెడ్డి హోం మంత్రిగా పనిచేసిన సమయంలో మావోయిస్టులతో చర్చలు జరిపిన అనుభవం ఉండటం వల్ల, ఆయన సలహాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కీలకంగా మారాయి. శాంతి చర్చల కమిటీ విజ్ఞప్తి మేరకు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపేందుకు సిద్ధమవుతోంది. ఈ చర్చలు తెలంగాణలో



మావోయిస్టు సమస్య పరిష్కారానికి కీలకమైన మలుపుగా భావిస్తున్నారు. ఈ చర్యలతో ఆపరేషన్ కగార్ సమస్య ఓ కొలిక్కి వచ్చే ఛాన్స్ ఉంది.

## విడతలవారీగా
# ఇందిరమ్మ ఇండ్లు..

- భూమి హక్కుల కోసం పటిష్టమైన చట్టం..
- భూభారతిని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదే..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎల్కతుర్తిలో అవగాహన సదస్సు

అక్షరదర్బార్, హనుమకొండ : పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలు తెలుసు కాబట్టి వాళ్ళ ని ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం 20 లక్షల ఇల్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. తొలి విడతగా అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నామని, విడుదల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని పొంగులేటి అన్నారు.

### ఘన స్వాగతం

హన్మకొండ జిల్లాకు వచ్చిన మంత్రి పొంగులేటికి ప్రజాప్రతినిధ ులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి సోమవారం చేరుకోగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గాన ఎల్కతుర్తి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు హాజరయ్యారు.



# సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

**తహసీల్దార్ నాగరాజు**



అక్షర దర్బార్, కాటారం :ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం దోహద పడుతుందని కాటారం తహసీల్దార్ నాగరాజు అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ నాగరాజు అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించిన 9 దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా సంబంధిత అధికారులకు ఎమ్మార్వో సూచించారు.కార్యక్రమం లో కాటారం ఎంపీడీవో అద్దూరి బాబు, ఎంపీవో వీరస్వామి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంసీఆర్ హెచ్ఆర్డీ వైస్ చైర్మన్ గా శాంతి కుమారి

- ఈనెల 30తో ముగియనున్న పదవీ కాలం
- మే 1 నుంచి అమల్లోకి ఉత్తర్వులు

అక్షర దర్బార్, హైదరాబాద్ : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం వైస్ చైర్మన్గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్ తో పాటుగా డైరెక్టర్ జనరల్ గా ఆమెకే అదనపు బాధ్యతలు అప్పగించారు. శాంతి కుమారి ఈనెల 30వ తేదీతో పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆమె సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆమె నియామకానికి సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి. మే 1వ తేదీ నుంచి ఆమె నియామకం అమల్లోకి రానుంది.



# భూ భారతితో సమస్యలు పరిష్కారం

- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- తొర్రూరు రైతు వేదికలో భూ భారతిపై అవగాహన సదస్సు




అక్షర దర్బార్, తొర్రూరు :భూ భారతి చట్టం ద్వారా గతంలో ఉన్న భూ సమస్యలకు పరిష్కార మార్గం ఏర్పడుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం తొర్రూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ వీర బ్రహ్మచారి, తొర్రూరు ఆర్డీఓ గణేష్ లు హాజరై, రైతులకు, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సామాన్య రైతులు, ప్రజలు, బడుగు, బలహీన వర్గాల భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త నూతన భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో ధరణి వలన రెవెన్యూ అధికారులు సమస్యలను పరిష్కరించలేకపోయారని గుర్తు చేశారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి మాట్లాడుతూ... గత ధరణి కాలంలో చిన్నచిన్న వారసత్వ తప్పులు, పంచాయతీలు, పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారం రెవెన్యూ అధికారులకు లేకుండా ఉండేదని, గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డులు, నిర్వహణ సిబ్బంది లేకపోవడం సమస్యలు అలాగే మిగిలిపోయాయని పేర్కొన్నారు.

# నర్సంపేట పట్టణ సీఐగా ఎల్.రఘు

అక్షరదర్బార్,నర్సంపేట:వరంగల్ జిల్లా పోలీస్ కమిషనరేట్ లో ఇద్దరు పోలీస్ ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. బదిలీ అయిన వారిలో ప్రస్తుతం సి.సి.ఎస్ ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న ఎల్. రఘు నర్సంపేట ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ కాగా, నర్సంపేట ఇన్ స్పెక్టర్ గా డి. రమణమూర్తి సి.సి.ఎస్ కు బదిలీ అయ్యారు.

# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు**

అక్షర దర్బార్ మల్హర్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేక అక్రమ కేసులను ఎదుర్కొని నేడు దుర్భర జీవితాన్ని గడుపుతున్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, సీనియర్ ఉద్యమకారులు ఐతు బాపు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచర్లలో టీయూఎఫ్ ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను , అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేస్తామని ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు కూడా కట్టించి, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే ఉద్యమకారుల మీద నమోదైన కేసుల విషయమై ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల అమలుకై భవిష్యత్తులో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బడితెల వెంకటస్వామి, బండారి శంకరయ్య, కోట చంద్రమౌళి గౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, షేక్ చాంద్ పాషా, ముద్రవేణి కిష్టయ్య, ఆకుల సదానందం, గట్టయ్య, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉద్యమకారుల సంఘం నాయకులు

# గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టులో అప్పీల్

- సింగిల్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు సవాలు చేస్తూ టీజీపీఎస్సీ పిటిషన్
- అభ్యర్థుల నియామకంపై స్టే విధించిన హైకోర్టు

అక్షర దర్బార్, హైదరాబాద్ : గ్రూప్-1 నియామకాలపై హై కోర్టు మధ్యంతర ఉత్తర్వుల పై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అప్పీల్ కు వెళ్లింది. నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సోమవారం హై కోర్టులో అప్పీలు దాఖలు చేసింది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషన్ ను విచారించిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం నియామకాలు తాకాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

# భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, కాటారం:భూ భారతి చట్టం త్వరిత గతిన భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నదని ఈ చట్టాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.సోమవారం మహదేవపూర్,పలిమెల మండలాల్లో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ద్వారా వివరించి ప్రజలు అడిగిన సమస్యలకు సమాధానాలు తెలియ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సత్వర సేవలు భూ భారతి చట్టం ద్వారా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. భూ సమస్యలు పరిష్కారానికి దరణిలో సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని అన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రజలకు సులువైన, సులభతర పారదర్శకమైన చట్టం అందుబాటులోకి తేవాలని.ప్రభుత్వం నిపుణుల వేసి దేశ వ్యాప్తంగా కమిటీ విచారణ చేసి నూతన భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.కార్యక్రమం లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,మహదేవపూర్, పలిమెల మండలాల తహసిల్దార్లు ప్రహ్లాద్,అనిల్,పలిమెల ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915